ఆరోగ్యం కోసం యోగా సాధన అవసరం

కుత్బుల్లాపూర్,మార్చి6: విద్యార్థులు తమ ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం క్రమం తప్పకుండా యోగా సాధన చేయాలని ప్రముఖ యోగగురువు స్వామి ఆదిత్య దేవ్ పిలుపునిచ్చారు. బుధవారం దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఆరోగ్యమే సంపద అనే పేరుతో లైవ్‌సెషన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, డైరెక్టర్ జి.చంద్రశేఖర్‌యాదవ్, గ్రూప్ డైరెక్టర్ ప్రొ.పి.సంతోష్‌కుమార్‌పాత్రలు స్వామి ఆదిత్యదేవ్‌ను సత్కరించారు.

'గేటెడ్ కమ్యూనిటీలో ప్లేస్కూల్ ఏర్పాటు చేయొద్దు'

కుత్బుల్లాపూర్,మార్చి6: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల 132 డివిజన్ ఫస్ట్ అవెన్యూ గేటెడ్ కమ్యూనిటీలో అనుమతులు లేకుండా.. స్థానికులు ఇబ్బందులకు గురయ్యేలా ఏర్పాటు చేస్తున్న స్కాలర్ కిడ్ డిజిటల్ ప్రీ స్కూల్‌కు అనుమతులు జారీ చేయరాదని కోరుతూ బుధవారం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కుత్బుల్లాపూర్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బి.ప్రభాకర్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు ఎం.మధుగౌడ్, నగేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.నాగేశ్వర్‌రావు, సహాయ కార్యదర్శి రాంరెడ్డి, ధనుంజయరావు, కె.కిశోర్, వి.భరత్, పి.విజయ్‌కుమార్, కె.నర్సింగరావు, సిహెచ్.శ్రీనివాస, అఫ్రీజ్, జలరాం దేవస్సి, దామోదర్ ఉన్నారు.

బాలిక అదృశ్యం

దుండిగల్, మార్చి6: బాలిక అదృశ్యమైన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని శ్రీసాయినగర్‌కు చెందిన షాబుద్దీన్ అన్సారీ కూతురు ఉజ్మపర్వీన్(15) 7వ తరగతి వరకు చదివి ఇంటివద్దే ఉంటున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఉజ్మపర్వీన్ తిరిగి రాలేదు. షాబుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నిరుపేదలను దోచుకోవడమే ప్రజాపాలనా..?

- అనుభవరాహిత్యంతో ప్రజలకు దక్కని సంక్షేమ ఫలాలు
- నయా పైసా తీసుకోకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలి
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు డిమాండ్

కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్, మార్చి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఎల్ఎఆర్ఎస్‌పై నయా పైసా వసూలు చేయకుండా అమలు చేస్తామని ఇచ్చిన మాటపై కట్టుబడి ఉండాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ, మేడ్చల్-మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట పార్టీ ప్రజాప్రతినిధులు, శ్రేణులు తరలివచ్చి ఇళ్ల క్రమబద్ధీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకాలను ఎండగడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు..భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు గద్దెనెక్కిన తర్వాత మాటతప్పడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఎల్ఆర్ఎస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 25.44 లక్షల మందిపై కనీసం లక్ష రూపాయల భారం పడనున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చార్జీలు లేకుండా ఎల్ఆర్ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. 100 రోజులు పూర్తికావడానికి ఇంకా ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఈ వంద రోజుల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యమని, కష్టాలు అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే కష్టాలు అనే విధంగా నేడు పాలన కొనసాగుతుందని ఎద్దేవా చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహకు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, కౌన్సిలర్లు, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్ ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో ఆందోళన చేస్తున్న కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ రమేశ్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు

- కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నిలబెట్టుకోవాలి
- కూకట్‌పల్లిలో బీఆర్ఎస్ నేతల ఆందోళన

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6 : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేసి ప్రజలను ఆదుకోవాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాలతో కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ఆందోళన చేపట్టారు. అనంతరం మూసాపేట సర్కిల్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ఎన్నికలలో బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామని వాగ్దానాలు చేశారని తీరా మూడు నెలలు గడవగానే ఆదాయ మార్గాలపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ ప్రభ్వుం ఎల్ఆర్ఎస్ పేరుతో ప్రజలవద్ద ముక్కుపిండి డబ్బు వసూళ్లు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. నెల రోజుల వ్యవధిలోనే ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించాలంటూ గడువును పెట్టడం బాధాకరమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ఉచితంగా చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఎండగడుతూ నిరంతరం నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీశ్ అరోరా, కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషాబాబూరావు, సబీహా గౌసుద్దీన్, పండాల సతీశ్‌గౌడ్, అవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు తూము శ్రవణ్‌కుమార్, పగుడాల బాబూరావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు గౌసుద్దీన్, రాములు, సుధాకర్‌రెడ్డి, నర్సింగరావు, ఎజాస్, సాయిబాబా చౌదరి, పవన్, మల్లేశ్ యాదవ్, విజయకుమార్, వీరారెడ్డి, ఇర్ఫాన్, సంతోష్, భిక్షపతి, అంబటి శ్రీనివాస్, భవానీ, భారతి, ఉమాపతి, కృష్ణకుమారి, సావిత్రి, కన్నాలత, రమ, హరిత, రాజేశ్, వెంకటేశ్, హరినాథ్, ప్రభాకర్, సుదర్శన్‌రెడ్డి, పాతూరి గోపి, సాయి శ్రీనివాస్, అభిలాష్, బొట్టు విష్ణు, దినేశ్, రావెల్ షా, మోజస్, నానీ, పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలున్నారు.

పగలిన వంటగ్యాస్ పైప్‌లైన్ గ్యాస్‌లీకై చెలరేగిన మంటలు

దుండిగల్,మార్చి6: గండిమైసమ్మ చౌరస్తాలో వంటగ్యాస్ పైప్‌లైన్ పగలడంతో గ్యాస్‌లీకై మంటలు చెలరేగాయి. ప్రధాన రాహదారి పక్కన మంటలు చెలరేగడంతో అటుగా రాకపోకలు కొనసాగించిన వాహనదారులు స్థానికులు బయాందోళనకు గురయ్యారు. దీంతో బారీగా ట్రాఫిక్ స్తంభించింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిదిలోని గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో భాగ్యనగర్ గ్యాస్ పైప్‌లైన్ లీకవ్వడంతో మంటలు చెలరేగాయి. దీంతో కొద్ది సేపు ట్రాఫిక్ స్తంభించింది. సమాచారం అందుకున్న సంబంధిత గ్యాస్ ఏజెన్సీ ప్రతిస్పందన బృందం సంఘటనా స్థలానికి చేరుకుని లీకేజీని అరికట్టడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

గ్యాస్‌పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది

వ్యాయామంతోనే ఆరోగ్యం : ఎమ్మెల్యే గాంధీ

ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి

మియాపూర్, మార్చి 6 : వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ సీనియర్ సిటిజన్ పార్కులో రూ.20 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను కార్పొరేటర్ మాధవరం రోజాదేవితో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు రోజువారీగా వ్యాయమం చేయాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారావు, సంజీవరెడ్డి, భాస్కర్ రావు, చంద్రకాంత్‌రావు, రాంచందర్, కార్తీక్, హిమగిరిరావు, శ్రీనివాసరెడ్డి, చంద్రమోహన్, రవి, చంద్రశేఖర్, లక్ష్మయ్య, నర్సయ్య, రమణరెడ్డి, మురళీ కాలనీవాసులు పాల్గొన్నారు.

– నిరుపేదల ఆరోగ్యానికి సీఎం సహాయ నిధి కొండంత అండగా నిలుస్తున్నదని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కార్పొరేట్ దవాఖానలో ఉచితంగా వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక సాయం ఎంతో దోహదపడుతున్నదన్నారు. మియాపూర్ డివిజన్ ఎంఏ నగర్‌కు చెందిన పద్మకు అత్యవసర వైద్య సేవల నిమిత్తం సీఎం సహాయనిధి పథకం కింద రూ.1.50 లక్షల ఆర్థిక సాయం నిధుల మంజూరు పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ బుధవారం తన నివాసంలో అందించారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, కాశీనాథ్, భాల్ రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ క్యాంపస్ ఖోఖోలో ద్వితీయస్థానం

నగరంలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఇంటర్‌జోన్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలలో జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ కలాశాల జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది. ఈ మేరకు విజయం సాధించిన జట్టును కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.నర్సింహారెడ్డి, సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ఎన్.ఎస్.దిలీప్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6

ప్రమాదం లేకుండా చర్యలు

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ప్రధాన రహదారి పక్కన దెబ్బతిన్న డ్రైనేజీ ప్రీకాస్ట్ స్లాబ్‌లను కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వీటి వల్ల ప్రమాదం నెలకొన్నదని తక్షణమే దెబ్బతిన్న వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు. డ్రైనేజీలలో వ్యర్థాలు పేరుకోకుండా ఎప్పటికపుడు శుభ్రం చేయాలని కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన వెంట రవికుమార్, కాలనీ వాసులున్నారు.

– మియాపూర్, మార్చి 6

ఘనంగా కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ



మూసాపేట గ్రామంలో కాలభైరవ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం జరిగిన ఈ వేడుకలలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు సప్పిడి శ్రీనివాస్, వెంకటేశ్, భాస్కర్ రావు, సుశీల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6

బాధ్యతలు స్వీకరణ

మాదాపూర్‌గా ఏసీపీగా సీహెచ్ శ్రీకాంత్

గచ్చిబౌలి, రాయదుర్గం సీఐలుగా ఆంజనేయులు, వెంకన్న

శేరిలింగంపల్లి, మార్చి 6: మాదాపూర్ డివిజన్ ఏసీపీగా సీహెచ్ శ్రీకాంత్ బుధవారం గచ్చిబౌలిలోని తన కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. డీజీపీ ఆఫీస్ నుంచి బదిలీ అయి మాదాపూర్ ఏసీపీగా నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీనివాస రావు సీఐడీ విభాగానికి బదిలీపై వెళ్లారు.

గచ్చిబౌలి సీఐగా ఆంజనేయులు..

గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా ఎస్.ఆంజనేయులు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న జేమ్స్‌బాబు సైబరాబాద్ ఏహెచ్‌టీయూకు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో గతంలో అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా విధులు నిర్వర్తించిన ఎస్.ఆంజనేయులు నూతన సీఐగా బాధ్యతలు చేపట్టారు.

రాయదుర్గం ఇన్‌స్పెక్టర్‌గా సీహెచ్ వెంకన్న..

రాయదుర్గం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా సీహెచ్ వెంకన్న బాధ్యతలు చేపట్టారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న ఆయన బదిలీపై రాయదుర్గం సీఐగా వచ్చారు. రాయదుర్గం ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన మహేష్ సైబరాబాద్ స్పెషల్ బ్రాంచ్ విభాగానికి బదిలీపై వెళ్లారు.

మియాపూర్ ట్రాఫిక్ సీఐగా ప్రశాంత్

సీఐ ప్రశాంత్

మియాపూర్, మార్చి 6: మియాపూర్ ట్రాఫిక్ సీఐగా ప్రశాంత్ బాధ్యతలు స్వీకరించారు. పేట్ బషీరాబాద్ సీఐగా పని చేసిన ఆయన బదిలీపై ఇక్కడి ట్రాఫిక్ సీఐగా వచ్చారు. కాగా ఇప్పటి వరకు ట్రాఫిక్ సీఐగా పని చేసిన కిరణ్‌కుమార్ రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐగా బదిలీపై వెళ్లారు. ట్రాఫిక్ సమస్యల నివారణకు వాహన దారుల తోడ్పాటుతో కృషి చేస్తానని నూతన సీఐ ప్రశాంత్ పేర్కొన్నారు.

అల్లాపూర్ సీఐగా వెంకటేర్‌రెడ్డి

సీఐ వెంకటేర్‌రెడ్డి

అల్లాపూర్, మార్చి 6: అల్లాపూర్ సీఐగా వెంకటేర్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఆంజనేయులు నూతన సీఐ వెంకటేర్‌రెడ్డికు పుష్పగుచ్ఛాలను అందించి అభినందనలు తెలిపారు.

అక్రమ కట్టడాల తొలగింపు

మాదాపూర్, మార్చి 6: మాదాపూర్ ఖానామెట్ విలేజ్‌లోని సర్వే నెంబర్ 41/14 లో 900 గజాల స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు బుధవారం అక్కడకు చేరుకొని జేసీబీ సహాయంతో అక్రమనిర్మాణాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

శివమార్కండేయ ఆలయంలో నేటి నుంచి శివరాత్రి వేడుకలు

సహస్రఘటాభిషేకంలో పాల్గొన్న ఆలయకమిటీ ప్రతినిధులు డా.శివదత్తుగౌడ్, సమన్విత తదితరులు

దుండిగల్,మార్చి6: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజులరామారం డివిజన్(సర్కిల్) పరిధి, శ్రీరాంనగర్‌లోని శివమార్కండేయ స్వామి దేవాలయంలోమహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని మూడు రోజుల పాటు వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ ధర్మకర్త గుదే రాజశేఖర్ ఏర్పాట్లును పూర్తి చేశారు.

ఉమామహేశ్వర ఆలయంలో ప్రారంభమైన ఉత్సవాలు..

మహాశివరాత్రి పర్వదిన వేడుకలను పురస్కరించుకుని సూరారం డివిజన్ పరిధి, శివాలయనగర్, శివాహిల్స్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో బుధవారం వేడుకలు ప్రారంభమయ్యాయి.ఈసందర్భంగా ఉదయం 10గంటలకు సహస్రఘటాభిషేకం నిర్వహించారు. ఆలయకమిటీ ప్రతినిధులు డా.శివదత్తుగౌడ్, సమన్విత తమ కుటుంబసభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా పోచమ్మ ఆలయ వార్షికోత్సవం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6: కూకట్‌పల్లి గ్రామంలోని పోచమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర్‌రావు లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నేతలు రమేశ్, నాగరాజు, రాంచందర్ రావు, నర్సింగరావు, సునీల్‌యాదవ్, గోవింద్, నాగార్జున, జ్యోతి, రాజేందర్, అనీల్, భాను, మేగపత్, సురేశ్ తదితరులున్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో బుధవారం కూరగాయల ధరలు (కేజీ-రూపాయలు) క్రింది విధంగా ఉన్నాయి. టమాట 11, వంకాయ 28, బెండకాయ 50, పచ్చిమిర్చి 50, బజ్జి మిర్చి -, కాకరకాయ 38, బీరకాయ 35, క్యాబేజి 23, ఫ్రెంచ్ బీన్స్ 40, క్యారెట్ 21, కాలీఫ్లవర్ 18, దొండ 35, చిక్కుడు 40, గోరుచిక్కుడు 40, బీట్ రూట్ 17, క్యాప్సికం 55, ఆలుగడ్డ 35, కీరా 18, దోసకాయ 21, సొరకాయ 11, పొట్లకాయ (1) 18, కందగడ్డ 60, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, చింతకాయ 65, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 10, చామగడ్డ 45, ముళ్లంగి (1) 4 నుంచి 6, మొరంగడ్డ 21, గుమ్మడికాయ 28, నిమ్మకాయలు (12) 55 నుంచి 60, మునగకాయ (1) 6 నుంచి 8, పచ్చి బఠాని 45, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 220, అల్లం 140, వెల్లుల్లి 200, చింతపండు 140, కరివేపాకు 80గా ఉన్నాయి.

కరాటేలో రాణించిన చిన్నారులకు అభినందన

కరాటేలో రాణించిన చిన్నారులను అభినందిస్తున్న దుండిగల్ సీఐ శంకరయ్య

దుండిగల్,మార్చి6: ఇటీవల సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీల్లో దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్‌కు చెందిన న్యూ డ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 20 మంది చిన్నారులు పాల్గొన్నారు. ఇందులో 12మంది చిన్నారులు ప్రథమ, 5మంది ద్వితీయస్థానంలో నిలువగా మరో ముగ్గురు మూడో స్థానంలో నిలిచి మెడల్స్ దక్కించుకున్నారు. దీంతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు దుండిగల్ సీఐ శంకరయ్య, సెక్టార్ ఎస్ఐని పీఎస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ చిన్నారులతో పాటు న్యూడ్రాగన్ ఫైటర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు, కరాటే మాస్టర్ బి. నరేశ్‌ను అభినందించారు.

సంస్కృతి పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కొండాపూర్‌లోని సంస్కృతి పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ చల్లా గీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాలలోని మహిళా ఉద్యోగులను కరస్పాండెంట్ మంగళారపు లక్ష్మణ్‌తో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– కొండాపూర్, మార్చి 6

గోపాల్‌నగర్‌లో రోడ్డు ఆక్రమణల తొలగింపు

కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని గోపాల్‌నగర్ 40 ఫీట్ల రోడ్డులో రోడ్డు ఆక్రమణలను జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు మూసాపేట సర్కిల్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మల్లేశ్వర్ ఆధ్వర్యంలో డిమాలేషన్ స్క్వాడ్ రోడ్డు పక్కనున్నటువంటి టీ డబ్బాలు, రోడ్డుపై ఆక్రమణలను కూల్చివేశారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6

బహుళ క్రమశిక్షణ విద్యకు ప్రాధాన్యత

వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి

జేఎన్‌టీయూహెచ్‌లో జరిగిన ఒకరోజు వర్క్‌షాప్‌లో వీసీ కట్టా నర్సింహారెడ్డి, పలువురు ప్రముఖులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 6 : నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 సంపూర్ణ బహుళ క్రమశిక్షణ విద్యకు ప్రాధాన్యత నివ్వడం జరిగిందని వర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కట్టా నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ సెమినర్‌హాల్‌లో జాతీయ ఫార్మసీ దినోత్సవం సందర్భంగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సహకారంతో జేఎన్‌టీయూహెచ్ వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ సుల్తాన్‌పూర్ ఆధ్వర్యంలో ఫార్మా అన్వేషణ్-2024, లీవరేజింగ్ సినర్జిజం-ఇండస్ట్రీ అకాడమియో పార్ట్‌నర్‌షిప్ ఫర్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అన్న థీమ్‌తో ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథులుగా వీసీ కట్టా నర్సింహారెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, డ్రగ్ కంట్రోలర్ అడ్మినిస్ట్రేషన్ సెంట్రల్ కౌన్సిల్ సభ్యుడు ఎం.వెంకట్‌రెడ్డి, ఆజాద్ కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఫార్మాస్యూటికల్ ప్రతినిధులు వి.ప్రభాకర్‌రెడ్డి, వెంకటనర్సింహారెడ్డి, అనీల్‌కుమార్‌గాంధీ, వక్తలు తులసీరామ్ దాస్, విశ్వనాథరాజు, టి.మృనాళిని, ఎం.సునీతారెడ్డి లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కన్వినర్ ఎం.సునీతారెడ్డి, ఫార్మసీ పారిశ్రామిక వేత్తలు, కళాశాలల ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూరారం సీఐగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశం

సీఐ వెంకటేశం

దుండిగల్,మార్చి6: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సూరారం పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా వెంకటేశం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు సూరారం సీఐగా పని చేసిన వెంకటేశ్వర్లు ఇక్కడి నుంచి కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ కాగా ఆయన స్థానంలో వెంకటేశం సూరారం సీఐగా నియమితులయ్యారు. కాగా వెంకటేశం గతంలో దుండిగల్ సీఐగాను సేవలందించారు.

కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ బ్రోచర్ ఆవిష్కరణ

కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ సభ్యులతో కలిసి బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ అధ్యక్షుడు జెట్టి సుకుమ్ కుమార్

మాదాపూర్, మార్చి 6: మాదాపూర్‌లోని ఇ గాలెరియా మాల్‌లో బుధవారం కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్మ గ్లోబల్ ఫె